

రామడుగు మండలంలోని దేశరాజుపల్లిలో గీత కార్మికుడికి మ్యానిఫెస్టో చూపిస్తూ ఓటు అడుగుతున్న ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు



చొప్పదండి: కొలిమికుంటలో కారు గుర్తుకు ఓటేయాలని ఓటరు కాళ్లు మొక్కి అభ్యర్థిస్తున్న మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం, బీఆర్‌ఎస్ నాయకులు

# గడపగడపకూ బీఆర్‌ఎస్

- మ్యానిఫెస్టో కరపత్రాల పంపిణీ
- కారు గుర్తుకు ఓటేయాలని వినతి
- సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని అభ్యర్థన
- జోరుగా ప్రచారం చేస్తున్న నాయకులు



గంగాధర: వెంకంపల్లిలో మా ఓటు కారు గుర్తుకే అంటూ నినదిస్తున్న గ్రామస్తులు

చొప్పదండి, (రామడుగు) నవంబర్ 16: చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ మండలంలోని దేశరాజుపల్లిలో ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించి ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఎల్కపల్లి లచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దొబ్బల మధు, మ్యాన మురళీధర్, గాండ్ల తిరుపతి, లింగంపల్లి రాంప్రసాద్, ఊరడి శ్రీకాంత్, ఆకుల జగన్, నిమ్మనవేణి సురేశ్, వేముల శంకర్, జిల్లెల శ్రీనివాస్, గజ్జల రాకేశ్, కత్తరపాక కనకయ్య, నర్సయ్య, బొల్లం రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్16 : మండలంలోని కొలిమికుంటలో బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి సుంకె రవిశంకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మాజీ సర్పంచ్ నేరుమట్ల మల్లేశం ఓటర్ల కాళ్లు మొక్కి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. కారు గుర్తుకు తప్పకుండా ఓటు వేస్తామని గ్రామస్తులు హామీ ఇచ్చారు. ప్రచారంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్యాల మహేందర్, ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ చొక్కల్ల తిరుపతి, పోగుల రమేశ్, చొక్కల్ల లక్ష్మణ్, ఎగొల్లపు రాజు, మల్యాల నారాయణ, సత్తు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 16: మండలంలోని వెంకంపల్లి, ఒద్యారం, బూరుగుపల్లి, గర్శకుర్తిలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో గంగాధర, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలసంకుల అనంతరావు, సర్పంచులు ముక్కెర మల్లేశం, అలువాల నాగలక్ష్మీతిరుపతి, ఎంపీటీసీలు ముద్దం జమునానగేశ్, దూలం లక్ష్మీశంకర్‌గౌడ్, తడిగొప్పుల రజితారమేశ్, నాయకులు కర్ర బాపురెడ్డి, ఆకుల మధుసూదన్, సలువాజి విద్యాసాగర్ రావు, పోకల మల్లేశం, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, గుండవేణి తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.



గంగాధర: ఒద్యారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గంగాధర: గర్శకుర్తిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఆధార్ సేవలను సద్వియోగం చేసుకోవాలి

చొప్పదండి, నవంబర్ 16: మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యాజమన్యాలు చొప్పదండి మండల విద్యాధికారి కార్యాలయంలో ఆధార్ పర్మినెంట్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో వేణుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో చదువుతున్న ఒకటో తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఐదేళ్ల నుంచి 17 ఏండ్ల లోపు గల విద్యార్థులు పూర్తి ఉచితంగా ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆధార్ సెంటర్ కేవలం పని దినాలలో మాత్రమే ఉంటుందని తెలిపారు.

## 'రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి'



కొడిమ్యాల మండలంలోని నర్సింహులపల్లిలో చేనులో రైతును ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ, నాయకులు

కొడిమ్యాల, నవంబర్ 16: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాచుపల్లిలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, నర్సింగపూర్‌లో జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి రవిశంకర్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో సర్పంచులు ఎగుర్ల తిరుపతి, అంబటి లత, తిరుమలేశ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన సీపీ

చొప్పదండి(రామడుగు), నవంబర్16: చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వెలిచాల క్రాస్ రోడ్ వద్ద గల స్టాటిక్ సర్వేలెన్సు టీం చెక్‌పోస్ట్‌ను గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది, బీఎస్‌ఎఫ్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలీస్ వాహనాలతో సహా అన్నీ ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనాలను సైతం తనిఖీ చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

# 'సుంకె'ను మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యేగా భారీ మెజార్టీ ఇవ్వండి
- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రవీందర్ రావు

బోయినపల్లి, నవంబర్ 16: పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రదాతగా నిలిచిన సీఎం కేసీఆర్ బలపరుస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, ఆయనను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం బీజేపీ నాయకుడు అడుకు శ్రీనివాస్‌తో పాటు దాదాపు 250 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం రవీందర్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కూడా విద్యుత్తు, రైతుబంధు అందడం లేదన్నారు. నిరంతర విద్యుత్తు, రైతుబంధును అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం కొదురుపాకలో ఇంటింటా ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు డాక్టర్ అమిత్ రావు, పార్టీ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, గుంటి శంకర్, పబ్బ లక్ష్మీరాజం, ప్రభాకర్, నల్లగొండ అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.



బీజేపీ నాయకుడు శ్రీనివాస్‌కు పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్ రావు



కొదురుపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్ రావు, పార్టీ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, నాయకులు


SOUTH INDIAN Bank

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.** రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ నెం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిక్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500 009

అనుబంధం-IV-A (రూల్ 8(6)కు నిబంధన చూడగలరు)

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన**

**రుణగ్రహీత-లేట్ జోగినపల్లి ప్రసాద్ రావు, యజమాని: M/s. రాఘవేంద్ర స్టీల్ అండ్ సిమెంట్,** ప్రాతినిధ్యం వహించు అతని న్యాయవారసులు: **శ్రీ గోపాల్ రావు, తండ్రి: జోగినపల్లి ప్రసాద్ రావు,** ఫ్లాట్ నం. 101, ప్లాట్ నం. 76, హనీడ్యూ హోమ్స్, ఫ్రెండ్స్ కాలనీ, చందానగర్, హైదరాబాద్- 500050 మరియు **డి. స్రవంతి, తండ్రి. జోగినపల్లి ప్రసాద్ రావు,** ఇం.నం. 1-5-994/2, ప్లాట్ నం. 401, రోడ్ నం.3, సిటిజన్స్ కాలనీ, ఓల్డ్ అల్వాల్, సికింద్రాబాద్ - 500010 మరియు **శ్రీ జోగినపల్లి పురుషోత్తం రావు,** ఇం.నం. 1-11, చంద్రగిరి, సిరిసిల్ల దగ్గర, కరీంనగర్-505302 నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, కరీంనగర్ శాఖకు బకాయి 14-11-2023 నాటికి **రూ. 1,26,58,410.80 (ఒక కోటి ఇరవై ఆరు లక్షల యాభై ఎనిమిది వేల నాలుగు వందల పది రూపాయల ఎనభై పైసలు మాత్రమే)** ల మొత్తాన్ని రాబట్టుకొనుట కొరకు ది **సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, కరీంనగర్** శాఖకు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేసిన, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజినల్ అఫీస్, హైదరాబాద్ అధీకృత అధికారిచే **14-11-2023**న భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే "** ప్రాతిపదికన **18-12-2023**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. అమ్మకంపై ఆస్తుల కొరకు రిజర్వు ధర మరియు బయానా డిపాజిట్‌లు దిగువ తెలియజేయబడినవి.

| ఆస్తి వివరణ/ ఆస్తి యజమాని పేరు | రిజర్వు ధర/ బయానా డిపాజిట్ (EMD) |
|---|---|
| జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ -II, కరీంనగర్, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 7781/2009, తేది: 19-11-2009లో మరింత పూర్తిగా వివరించబడిన **లేట్ శ్రీ జోగినపల్లి ప్రసాద్ రావు** (ఇపుడు వారి న్యాయ వారసులు చిరునామాదారు నం.1 నుండి 2 ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతున్నారు) కి చెందిన కరీంనగర్ జిల్లా, రాంపూర్ (సప్తగిరి) కాలనీ, కరీంనగర్ తాలుకా, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే నం. 963లో గల అన్ని నిర్మాణాలు, అభివృద్ధి, ప్రస్తుతమున్న అనుభోగ హక్కులు మరియు దానిపై ఉపాంగాలతో సహా ప్లాట్ నం. 23లో ఇంటి నం. 8-3-322/3 కలిగిన 2584 (సుమారు) చ.అడుగుల విస్తీర్ణం గల నివాస భవనంతో సహా 216.66 చ.గజాల విస్తీర్ణపు భూమి యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్, తూర్పు: ప్లాట్ నం. 24, దక్షిణం: ప్లాట్ నం. 30, పడమర: గుజ్జుల వేణు ప్లాట్ నం.22 | **రిజర్వు ధర: రూ. 1,01,00,000/- (ఒక కోటి ఒక లక్ష రూపాయలు మాత్రమే) బయానా రూ. 10,10,000/- (పది లక్షల పదివేల రూపాయలు మాత్రమే** |

**అమ్మకం తేదీ మరియు ప్రదేశం: 18-12-2023న మ. 12.00 గం. ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, కరీంనగర్ శాఖ,** D.No.2-6-299, A.K.ఎస్టేట్స్, I.B.రోడ్, ముకరంపురా P.O., కరీంనగర్, తెలంగాణ. పిన్-505001. **మొబైల్ నం. 9299653184, 9000297130**

అమ్మకం సవివరమైన నిబంధనల కొరకు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా **www.southindianbank.com**లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడగలరు.

**తేది: 15-11-2023**
**ప్రదేశం: హైదరాబాద్**

**అధీకృత అధికారి (చీఫ్ మేనేజర్)**